# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శనివారం | 8 మార్చి 2025 | పేజీలు 8





# గుమ్మడిదల మాజీ ఎంపీపీ భర్త దౌర్జన్యం..

## సొంత తమ్ముడి ఆస్తిని కాజేసేందుకు కుట్ర క్రిమినల్ కేసునమోదు..

- తమ్ముడి స్థలంలోని నివాసాలను కూల్చేందుకు యత్నం..
- పోలీసుల ఎంట్రీతో మాజీ ఎంపీపీ భర్త సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డిపై క్రిమినల్ కేసులు..
- రెండు మూడు రోజుల్లో అరెస్టు చేయనున్న మనోహరాబాద్ పోలీసులు..



కేసు నమోదైన నిందితుడు సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డి..

- మెదక్ జిల్లా గుమ్మడిదల మాజీ ఎంపిపి భర్త సొంత తమ్ముడిపై బెదిరింపులు..
- ఓ ఎమ్మెల్యే అండతో బ్లాక్ మెయిలింగ్ దందాలు, బెదిరింపులు అంటూ ఆరోపణలు.
- అన్న కుట్రలను ముందే పసిగట్టిన అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు..
- మనోహరాబాద్ మండల పరిధిలోని కాళ్లకల్ గ్రామంలో వివాదం..

మానవత్వం మంట కలిసి పోతుందా..! కుటుంబంలో ప్రేమానురాగాలు సమాధి అవుతున్నాయి.. డబ్బు కక్కుర్తి మనిషిని కసాయిగా మారుస్తుందంటే ఇదేనేమో.. ఒకే తల్లి సంతానం చివరికి బంధాలు, తెంచుకుని, వ్యవహరించిన తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తుంది.. పలుకుబడి ఉందన్న అహంకారంతో అన్న కళ్ళను కప్పేసింది..! ఏం చేయలేని తమ్ముడు పోలీసులను ఆశ్రయించక తప్పలేదు.. చిన్నతనం నుండి ఒకటిగా పెరిగిన ఆ ఇద్దరు అన్నదమ్ముల నడుమ చిచ్చు.. చివరికి ఒకరిపై క్రిమినల్ కేసులు నమోదుకు దారితీసింది.. అతను ఓ మాజీ ఎంపీపీ భర్త, ఓ రాజకీయ నాయకుడు కూడా.. కానీ అతని ప్రవృత్తి ల్యాండ్ సెటిల్మెంట్‌లు, రియల్ దందాలు..! బ్లాక్ మెయిల్ రాజకీయాలు, బెదిరింపులు. అతని అక్రమ దందాలకు ఓ ఎమ్మెల్యే అండదండలు తోడైతే..! ఇక ఆ మాజీ ఎంపీపీ భర్త ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తోడబుట్టిన,ఆ బాధితుడే వాపోతున్నాడు.. ఏకంగా తన తోబుట్టువు (సొంత తమ్ముడి) ఆస్తిపై కన్నేసాడు. తమ్ముడనే మమకారం మర్చిన ఆ ల్యాండ్ గ్రాబర్..! తమ్ముడి భూమినే ఆక్రమించేందుకు సిద్ధమయ్యాడు.. కానీ అతని కుట్రలను ముందే పసిగట్టిన అతని సోదరుడు పోలీసులను ఆశ్రయించడంతో ఆ ఎంపీపీ భర్తపై బీఎన్ఎస్ 329, 324, 351 సెక్షన్ల కింద మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 7:

-2లో

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధుబాబు చికిలే శీర్షిక..
- మహిళా సాధికారతతో ఆర్థికాభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు..
- మేనేజ్‌మెంట్,ఐటీ,పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగంలో తమదైన శైలిలో మహిళలు..
- మహిళల ఆరోగ్యం దేశ ఆరోగ్య ప్రగతికి బలమైన ఆధారం..

-3 లో



మధుబాబు చికిలే..ప్రపంచ మానవహక్కుల సమితి జాతీయ డైరెక్టర్..



# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర... అత్యంత కీలకం

## ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్,మధుబాబు చికిలే..



హైదరాబాద్, పెన్ పవర్, మార్చి 7:
దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అనేది అత్యంత కీలకమైనదని, "ఒక మహిళ విద్యను పొందితే, ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని. ఒక కుటుంబం అభివృద్ధి చెందితే, సమాజం ఎదుగుతుందని. సమాజం ఎదిగితే, దేశం అభివృద్ధి చెందుతుందని." ఈ మాటల అర్థం నిజ జీవితంలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే అభివర్ణించారు.. మహిళలు అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా సంస్కృతిని, ప్రగతిని ముందుకు తీసుకెళ్లగలరని అన్నారు..విద్యా రంగంలో ఉపాధ్యాయులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలుగా మారి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి మహిళలకు ఉందని మధుబాబు చికిలే పేర్కొన్నారు.. మహిళల్లో విద్య శాతం పెరిగితే..! తక్కువ బాల్య వివాహాలు తగ్గుతాయని, ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు..



-మిగతా 5లో

# పౌరుల డిజిటల్ గోప్యతకు ముప్పు

## కొత్త ఐటీ చట్టంపై కేటీఆర్ ఆందోళన

హైదరాబాద్ పెన్ పవర్: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త ఐటీ చట్టం పౌరుల డిజిటల్ గోప్యతకు తీవ్ర ముప్పును కలిగిస్తుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో ఆందోళన



# గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను.. ఇంటికి తీసుకెళ్ళిన మాజీ సర్పంచ్..

## తనకు రావల్సిన బిల్లులు రాలేదని సిబిల్ పడిపోతుందని కార్యదర్శిపై ఆగ్రహం..

- మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడేంలో ఘటన..
- సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు ట్రాక్టర్‌ను ఫైనాన్స్ తెచ్చానన్న మాజీ సర్పంచ్ నెహ్రు..
- దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కార్యదర్శి మల్లికార్జున్ కేసు నమోదుకు ఫిర్యాదు..

-4 లో








# గుమ్మడిదల మాజీ ఎంపీపీ భర్త దౌర్జన్యం..

## సొంత తమ్ముడి ఆస్తిని కాజేసేందుకు కుట్ర క్రిమినల్ కేసునమోదు..

కేసు నమోదైన నిందితుడు సద్ది విజయ్‌బాస్కర్ రెడ్డి..

- తమ్ముడి స్థలంలోని నివాసాలను కూల్చేందుకు యత్నం..
- పోలీసుల ఎంట్రీతో మాజీ ఎంపీపీ భర్త సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డిపై క్రిమినల్ కేసులు..
- రెండు మూడు రోజుల్లో అరెస్టు చేయనున్న మనోహరాబాద్ పోలీసులు..

మానవత్వం మంట కలిసి పోతుందా..! కుటుంబంలో ప్రేమానురాగాలు సమాధి అవుతున్నాయి.. డబ్బు కక్కుర్తి మనిషిని కసాయిగా మారుస్తుందంటే ఇదేనేమో.. ఒకే తల్లి సంతానం చివరికి బంధాలు, తెంచుకుని, వ్యవహరించిన తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తుంది.. పలుకుబడి ఉందన్న అహంకారంతో అన్న కళ్ళను కప్పేసింది..! ఏం చేయలేని తమ్ముడు పోలీసులను ఆశ్రయించక తప్పలేదు.. చిన్నతనం నుండి ఒకటిగా పెరిగిన ఆ ఇద్దరు అన్నదమ్ముల నడుమ చిచ్చు.. చివరికి ఒకరిపై క్రిమినల్ కేసులు నమోదుకు దారితీసింది.. అతను ఓ మాజీ ఎంపీపీ భర్త, ఓ రాజకీయ నాయకుడు కూడా.. కానీ అతని ప్రవృత్తి ల్యాండ్ సెటిల్మెంట్‌లు, రియల్ దందాలు..! బ్లాక్ మెయిల్ రాజకీయాలు, బెదిరింపులు. అతని అక్రమ దందాలకు ఓ ఎమ్మెల్యే అండదండలు తోడైతే..! ఇక ఆ మాజీ ఎంపీపీ భర్త ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తోడబుట్టిన,ఆ బాధితుడే వాపోతున్నాడు.. ఏకంగా తన తోబుట్టువు (సొంత తమ్ముడి) ఆస్తిపై కన్నేసాడు. తమ్ముడనే మమకారం మర్చిన ఆ ల్యాండ్ గ్రాబర్..! తమ్ముడి భూమినే ఆక్రమించేందుకు సిద్ధమయ్యాడు.. కానీ అతని కుట్రలను ముందే పసిగట్టిన అతని సోదరుడు పోలీసులను ఆశ్రయించడంతో ఆ ఎంపీపీ భర్తపై బీఎన్ఎస్ 329, 324, 351 సెక్షన్ల కింద మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 7:

కొద్ది రోజుల క్రితం వరకు సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డి భార్య సద్ది ప్రవీణ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల ఎంపీపీగా పనిచేశారు.. ఈ క్రమంలోనే సద్ది విజయ్‌బాస్కర్ రెడ్డి తన రాజకీయ పలుకుబడితో..!సొంత తమ్ముడికి చెందిన 10.5 గుంటల భూమిని అక్రమించేందుకు పథకం వేశాడు.. సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డి

### పలుకుబడితో తమ్ముడి స్థలాన్ని ఆక్రమణకు సిద్దం..!

2025 ఫిబ్రవరి 20న, అలాగే ఫిబ్రవరి 28వ తేదీన సోదరుడు వెంకట్‌రెడ్డి భూమిని ఆక్రమించేందుకు సిద్ధమైయ్యాడు.. ఈ క్రమంలోనే కాళ్లకల్ గ్రామములోని 10.5 గుంటల భూమిలో ఉన్న నివాసాలను కూల్చేందుకు యత్నించాడు. ఇందులో భాగంగా విజయ్ భాస్కర్ రెడ్డి 10.5 గుంటల భూమిలో పది కుటుంబాలు నివాసం ఉంటున్న ఇండ్లను ఓ జేసీబీతో కూల్చేందుకు యత్నించాడు.. ఇది గమనించిన నివాసితులు సద్ది విజయ్ భాస్కర్ రెడ్డి దౌర్జన్యాన్ని అడ్డుకున్నారు..

మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళ్లకల్ గ్రామంలో..! ఇద్దరు అన్నదమ్ముల నడుమ చోటు చేసుకున్న భూ ఆక్రమణ వివాదంలో, అన్నపై తమ్ముడి ఫిర్యాదు మేరకు మూడు సెక్షన్‌ల కింద కేసు నమోదైంది ఈ కేసుకు సంబంధించి భాదితుడు సద్ది వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డి, సద్ది వెంకట్ రెడ్డి సొంత అన్నదమ్ములు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 309లో ఇరువురు అన్నదమ్ములకు భూములున్నాయి.. ఎప్పుడో 20 సంవత్సరాల క్రితమే భాగాలు పంపకాలు కూడా జరిగాయి. ఇందులో తన వాటాగా వచ్చిన సద్ది వెంకట్‌రెడ్డికి సంబంధించిన 10.5 గుంటల భూమిలో గ్రామ పంచాయతీ అనుమతితో సుమారు10 కుటుంబాలు నివాసం ఉండేలా ఇండ్లను నిర్మించారు.. వీటిలో ప్రస్తుతం 10 కుటుంబాలు కూడా నివాసం ఉంటున్నారు..

### నివాసితుల ఇళ్ళను కూల్చేస్తానని బెదిరింపులు..


ఇండ్లల్లో నివసిస్తున్న వారు కాపాడండి అంటూ కేకలు వేసినప్పటికీ..! ఆగకుండా సద్ది విజయ్‌భాస్కర్ రెడ్డి కనికరం లేకుండా వ్యవహరించారని..! ప్రధాన రహదారి నుండి, వెంకట్‌రెడ్డి నివాసాలాకు వచ్చే రోడ్డుకు అడ్డంగా జేసీబీతో పెద్ద కందకం తీశాడని, తనను సంపుతానని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు ఆరోపించారు.. ఈ ఇండ్లను కూలగొడుతాను అంటూ విజయ్ భాస్కర్ రెడ్డి అక్కడ నానా హంగామా చేయడంతో భయభ్రాంతులకు గురైన నివాసితులు వెంటనే 100 నెంబర్‌కి డయల్ చేసి మనోహరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు.. దీంతో పోలీసుల రంగప్రవేశంతో సద్ది విజయ్ భాస్కర్ రెడ్డి సైలెంట్ అయ్యాడు.. తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో కేసులు కాకుండా పోలీసులపై వత్తిడి తెచ్చాడు.. కానీ మనోహరబాద్ పోలీసులు అత్యంత పారదర్శకంగా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి సద్ది విజయ్ భాస్కర్ రెడ్డిపై మనోహరబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని మనోహరాబాద్ పోలీసులు తెలిపారు.

- మెదక్ జిల్లా గుమ్మడిదల మాజీ ఎంపిపి భర్త సొంత తమ్ముడిపై బెదిరింపులు..
- ఓ ఎమ్మెల్యే అండతో బ్లాక్ మెయిలింగ్ దందాలు, బెదిరింపులు అంటూ ఆరోపణలు.
- అన్న కుట్రలను ముందే పసిగట్టిన అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు..
- మనోహరాబాద్ మండల పరిధిలోని కాళ్లకల్ గ్రామంలో వివాదం..

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధుబాబు చికిలే శీర్షిక..
- మహిళా సాధికారతతో ఆర్థికాభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు..
- మేనేజ్‌మెంట్,ఐటీ,పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగంలో తమదైన శైలిలో మహిళలు..
- మహిళల ఆరోగ్యం దేశ ఆరోగ్య ప్రగతికి బలమైన ఆధారం..

### ఆరోగ్యం, సంక్షేమం..

మాతృమూర్తి ఆరోగ్యం అభివృద్ధి చెందితే, తలసేమియా, పీడన రక్తపోటు వంటి అనేక సమస్యలు తగ్గుతాయని.. మహిళల ఆరోగ్యం దేశ ఆరోగ్య ప్రగతికి బలమైన ఆధారమని, తల్లిగా, పోషకురాలిగా మహిళలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మిస్తారని అన్నారు.. మహిళలు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, శుభ్రతపై అవగాహన పెంచడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తారని మధుబాబు కొనియాడారు..





మధుబాబు చికిలే..ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్..


# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర...

# అత్యంత కీలకం

## ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్,మధుబాబు చికిలే..



హైదరాబాద్, పెన్ పవర్, మార్చి 7:దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అనేది అత్యంత కీలకమైనదని, "ఒక మహిళ విద్యను పొందితే, ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని. ఒక కుటుంబం అభివృద్ధి చెందితే, సమాజం ఎదుగుతుందని. సమాజం ఎదిగితే, దేశం అభివృద్ధి చెందుతుందని." ఈ మాటల అర్థం నిజ జీవితంలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే అభివర్ణించారు.. మహిళలు అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా సంస్కృతిని, ప్రగతిని ముందుకు తీసుకెళ్లగలరని అన్నారు..విద్యా రంగంలో ఉపాధ్యాయులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలుగా మారి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి మహిళలకు ఉందని మధుబాబు చికిలే పేర్కొన్నారు..మహిళల్లో విద్య శాతం పెరిగితే..! తక్కువ బాల్య వివాహాలు తగ్గుతాయని, ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయని తెలిపారు..



### ఆర్థిక అభివృద్ధి, ఉపాధి..

ఉద్యోగ రంగంలోనూ మహిళల భాగస్వామ్యం పెరుగుతున్నది.. మేనేజ్‌మెంట్, ఐటీ, పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగంలో మహిళలు తమదైన శైలిలో ముద్ర వేశారు.. సామాజిక వ్యాపారవేత్తలుగా మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా, ఇతర మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.. మహిళా పారిశ్రామిక వేత్తలు దేశ ఆర్థిక వ్యవస్థకు నూతన వ్యాపారాలను అందించగలరనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు..

### రాజకీయ, సామాజిక అభివృద్ధి..

సమాన రాజకీయ ప్రాతినిధ్యం, మహిళలు సర్పంచ్‌గా, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, అధికారులుగా ఉంటే పరిపాలన వ్యవస్థ మెరుగు పడుతుందని అన్నారు.. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ మహిళల పాలన హక్కులను బలపరిచేలా ఉంటుంది..సమాజ సేవ, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జీవోస్) ద్వారా మహిళా హక్కులు, లైంగిక సమానత్వం, విద్య, ఆరోగ్య రక్షణ రంగాల్లో ఎంతో మార్పును తెచ్చారని గుర్తు చేశారు..

### భద్రత, శాంతి స్థాపన..సాంకేతికత ఆవిష్కరణలు..

మహిళలు పోలీసు, సైన్యం, న్యాయ వ్యవస్థలో పాల్గొంటే, దేశ భద్రత పటిష్టంగా బలపడుతుంది.. భారత దేశపు సైన్యంలో మహిళా పైలట్లు, పోలీసు కమిషనర్లు ఇవన్నీ దేశ ప్రగతికి మహిళల సహకారాన్ని రుజువు చేస్తున్నాయి.. మహిళలు ఏఐ రోబోటిక్స్, బయోటెక్నాలజీ, మెడిసిన్ వంటి రంగాల్లో పనిచేస్తూ భారత దేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్తున్నారు.. మహిళా శాస్త్రవేత్తలు చంద్రయాన్, మంగళయాన్ వంటి భారీ అంతరిక్ష ప్రాజెక్టుల్లో తమదైన ముద్ర వేశారు.. మహిళా సాధికారత, దేశ అభివృద్ధి మహిళలు ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో సమానంగా పాల్గొంటే, దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది.. అందువల్ల మహిళా సాధికారత అనేది కేవలం వారి హక్కు మాత్రమే కాదు, దేశ అభివృద్ధికి అవసరమైన మార్గం కూడా అంటూ మధుబాబు చికిలే అన్నారు.. మహిళలు అభివృద్ధి చెందితేనే, దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు..

# గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను.. ఇంటికి తీసుకెళ్ళిన మాజీ సర్పంచ్..

## తనకు రావల్సిన బిల్లులు రాలేదని సీబిల్ పడిపోతుందని కార్యదర్శిపై ఆగ్రహం..





గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్..

- మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడేంలో ఘటన..
- సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు ట్రాక్టర్‌ను ఫైనాన్స్ తెచ్చానన్న మాజీ సర్పంచ్ నెహ్రు..
- దంతాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కార్యదర్శి మల్లికార్జున్ కేసు నమోదుకు ఫిర్యాదు..

**మహబూబాబాద్, పెన్ పవర్, మార్చి 7:** తను సర్పంచ్‌గా ఉన్నప్పటి బిల్లులు రాలేదని ఏకంగా గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్‌పై పంచాయతీ కార్యదర్శి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళ్ళితే కార్యదర్శి మల్లికార్జున్ తెలిపిన వివరాల ప్రకారం.. దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడేంలో గత ఐదేళ్ళు గ్రామ సర్పంచ్‌గా ఉన్న, ప్రస్తుత మాజీ సర్పంచ్ గుగులోత్ నెహ్రు నాయక్ తనకు పంచాయతీ నుండి రావల్సిన బిల్లులు రాలేదని గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లాడని, కార్యదర్శి మల్లికార్జున్ దంతాపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.. గురువారం కార్యదర్శి మల్లికార్జున్, మాజీ సర్పంచ్ నెహ్రూ ఇరువురు, సుదీర్ఘ చర్చ అనంతరం..! గ్రామపంచాయతికి చెందిన ట్రాక్టర్‌ను నెహ్రు ఇంటికి తీసుకెళ్ళాడని మల్లికార్జున్ మీడియాకు తెలిపారు.. నెహ్రూ సర్పంచ్‌గా పదవిలో ఉన్నప్పుడు ట్రాక్టర్‌ను ఫైనాన్స్‌కి తెచ్చానని, పంచాయితీ కార్యదర్శి కిస్తీలు కట్టక పోవడంతో తన సిబిల్ స్కోర్ పోతుందని ఆవేదనతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారని..! కార్యదర్శి మల్లికార్జున్ అన్నారు.. దీంతో స్థానిక దంతాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి మల్లికార్జున్ పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు.


బీరిశెట్టిగూడేం గ్రామపంచాయతి కార్యాలయం..

# జాతీయ లోక్ అదాలత్‌ను.. విజయవంతం చేయాలి..

## మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ..




**మహబూబాబాద్, పెన్ పవర్, మార్చి 7:** దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా నేడు (08-03-2025)న మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేష్, మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులను కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో, వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని..! అన్ని కేసులను సాధారణ పద్దతిలో పరిష్కరించడం సాధ్యంకాదని, అందుకే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకుని రాజీపడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, మహబూబాబాద్ సబ్ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు దేవేందర్, సర్వయ్య, రాజేష్, రవి కుమార్, కోర్ట్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు..

# ఎలాన్ మస్క్? ఇండియాలో ఏమీ సాధించలేడు..సజ్జన్ జిందాల్ సంచలన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో పెద్ద చర్చ



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎలోన్ మస్క్?పై %జీూఔ% గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ వ్యాఖ్యలు హాట్ టాపిక్?గా మారాయి.టెస్లా బాస్ ఎలాన్?మస్క్ భారత ఆటోమేకర్లతో పోటీ పడలేరని అన్నారు.ఎలాన్ మస్క్ టెస్లా కార్లు ఇండియాలోకి వస్తే భారత మార్కెట్?కు పెద్దదెబ్బ అని వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. అలాంటిదేం జరగదు..ఇది ఇండియా.. భారతీయులకు మహీంద్రా, టాటా లాంటి దిగ్గజాలు చేయగలిగింది..ఎలాన్ మస్క్ ఉత్పత్తి చేయలేడు..అది సాధ్యంకాదు అని జిందాల్ చెప్పడం సంచలనంగా మారింది. ఇంటర్నెట్?లో ఇదే హాట్ టాపిక్..

%జ్% ఎంటర్ ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుల కార్యక్రమంలో సజ్జన్ జిందాల్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎలాన్ మస్క్ అమెరికాలో అనేక విజయాలు సాధించారు..ట్రంప్?కు కూడా ఆ ఘనతను సాధించిపెట్టాడు..ఎలాన్ మస్క్ సూపర్?స్మార్ట్..ఎలాంటి సందేహం లేదు..అతనో ఇండిపెండెంట్..అంతరిక్షంలో అనేక విజ యాలు అందుకున్నారు. అయితే భారత్??లో ఎలాన్ మస్క్ విజయం సాధించడం అంత తేలికైన పనికాదు అని సజ్జన్ జిందాల్ అన్నారు.

జిందాల్ వాదనపై సోషల్ మీడియాలో భిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అవును నిజమే అని సజ్జన్ జిందాల్ మాటలను కొందరు సమర్థిస్తే.. మరికొందరు విమర్శించారు. దీంతో సోషల్ మీడియాలో ఎలాన్ మస్క్ టెస్లా కార్లు ఇండియాలో ఎంట్రీపై పెద్ద చర్చకు దారితీసింది. కొంతమంది వినియోగదారులు జిందాల్ అభిప్రాయాలతో ఏకీభవించారు. టెస్లా చాలా ఖరీదైనది. మాస్ మార్కెట్?కు ఇది సరిపోదు.. ఇండియాలోకి టెస్లా కార్లు వస్తే.. ఇండియన్ ఆటోమేకర్స్ కూడా సామర్థ్యాలను పెంచుకుంటారు. ఖచ్చితంగా టాటా ,మహీంద్రాలకే మా సపోర్టు ..ఇండియాలో టెస్లా ఒక చిన్న మార్కెట్ మాత్రమే అవుతుంది" అని ఓ యూజర్ అన్నారు. మరొక యూజర్ స్పందిస్తూ గత అనుభవాలను ముందలేశారు. "జనరల్ మోటార్స్, ఫోర్డ్ తమ వ్యాపారాన్ని ఇండియాలో మూసేసిన విషయం తెలిసిందే.. కార్ల మార్కెట్ విషయానికొస్తే భారతీయులు జపాన్ లేదా దక్షిణ కొరియా వంటి ఆసియా కార్లతో ఎక్కువగా ఇష్టపడతారు. కానీ అమెరికా లేదా యూరప్‌తో కాదు" అని వినియోగదారులలో ఒకరు జోడించారు. అయితే కొందరు యూజర్లు ఎలాన్ మస్క్ పై గట్టి నమ్మకంతో ఉన్నారు. "దశాబ్దం క్రితం అమెరికా పారిశ్రామికవేత్తలు, వాహన తయారీదారులు ,నాసా కూడా ఎలాన్ మస్క్ పై ఇదే విమర్శలు చేశారు. ఎన్ని ఎదురు దెబ్బలు ఎదురైనా మస్క్ అవిశ్రాంతంగా తమ లక్ష్యాలను సాధించే వ్యక్తి ఎలాన్ మస్క్" అంటూ ఓ యూజర్ రాశాడు. తీర్మానాలు చేసే ముందుకు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలంటూ సలహా ఇచ్చారు.

**ఇండియాలో టెస్లా**

ఇటీవల ఇండియాలో రెండు ప్రాంతాల్లో టెస్లా కార్ల షోరూమ్ లను ఏర్పాటు చేసేందుకు ఎలాన్ మస్క్ సిద్ధమయ్యారు. ముంబైలో ఒక షోరూం కోసం టెస్లా లీజు ఒప్పందంపై సంతకం చేసిన చేసిన తర్వాత జిందాల్ ప్రకటన వచ్చింది. ఫిబ్రవరి 16, 2025 నుంచి ప్రారంభమయ్యే ఐదు సంవత్సరాల లీజును ఈ కార్ల తయారీ సంస్థ పొందింది. టెస్లా న్యూఢిల్లీ, ముంబైలలో షోరూమ్ స్థానాలను కూడా గుర్తించింది. గతేడాది అమెరికాలో ఎలోన్ మస్క్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది.

# పోసానికి బెయిల్.. అయినా జైలు నుంచి విడుదల కష్టమే..!





**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ ప్రముఖ నటుడు, డైరెక్టర్ పోసాని కృష్ణ మురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం రైల్వేకోడూరు కోర్టులో హాజరుపరచగా 14 రోజులపాటూ రిమాండు విధించింది. అయితే సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కాస్త ఉపశమనం లభించింది. శుక్రవారం పోసాని కృష్ణ మురళికి బెయిల్ లభించింది.అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో పోసాని కృష్ణ మురళికి కడప మొబైల్ కోర్టు బెయిల్ ఇచ్చింది. అలాగే పోసాని కృష్ణ మురళిని కస్టడీకి ఇవ్వాలంటూ ఓబులవారిపల్లె పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటీషన్‌ను కడప మొబైల్ కోర్టు డిస్మిస్ చేసింది. మరోవైపు విభేదాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించారంటూ జనసేన నేత జోగినేని మణి చేసిన ఫిర్యాదు మేరకు.. ఓబులవారిపల్లె పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పోసాని కృష్ణ మురళిని ఫిబ్రవరి నెలాఖర్లో ఓబులవారిపల్లె పోలీసులు అరెస్ట్ చేశారు.

అయితే బెయిల్ వచ్చినప్పటికీ పోసాని కృష్ణ మురళి విడుదల కష్టమేనని తెలుస్తోంది. నరసరావుపేట, బాపట్ల, వైజాగ్ లలోనూ పోసాని కృష్ణ మురళీపై కేసులు ఉన్నాయి. కొన్ని కేసుల్లో ముందస్తు అరెస్టులు వద్దని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే నరసరావుపేట కేసు విషయంలో ఇప్పటికే పోసానిని పీటీ వారెంట్ కింద రాజంపేట నుంచి పల్నాడు జిల్లాకు తరలించారు. ప్రస్తుతం ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో బెయిల్ లభించినా.. నరసరావుపేట కేసులో మాత్రం పోసాని కొన్ని రోజులు జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు బెయిల్ వచ్చింది ఓ కేసులో మాత్రమే.. మరికొన్ని కేసుల్లోనూ పీటీ వారెంట్ పై ఆయన జైలులోనే ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

# పౌరుల డిజిటల్ గోప్యతకు ముప్పు


- మొదటి పేజి తరువాయి

వ్యక్తంచేశారు. "కొత్త ఆదాయపు పన్ను బిల్లు... ఐటీ అధికారులకు సోషల్ మీడియా, మెయిల్స్, ఆన్‌లైన్ ట్రేడింగ్ ఖాతాలపై పన్ను తనిఖీ పేరుతో అపరిమిత అధికారాలను ఇచ్చేలా ఉంది. ఈ బిల్లులో ప్రస్తావించిన 'వర్చువల్ డిజిటల్ స్పేసెస్' వేధింపులకు, దుర్వినియోగానికి, విస్తృత నిఘాకు దారితీయవచ్చు. ఈ చట్టం పౌరుల ప్రాథమిక హక్కులను, డిజిటల్ గోప్యతను పూర్తిగా తొక్కేసే ప్రమాదముంది. ఈ చట్టం ఆధారంగా ఎవరైనా అధికారాలను దుర్వినియోగం చేస్తే... దానికి బాధ్యత ఎవరిదో ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలి. పౌరులు, విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించాలి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు... రంగంలోకి కేరళ డాగ్ స్క్వాడ్

**ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం పైకప్పు కూలి 8 మంది చిక్కుకుపోయిన వైనం**

**14 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్**



**హైదరాబాద్ పెన్ పవర్:**నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద ప్రమాదం జరిగి రెండు వారాలు గడుస్తున్నప్పటికీ, గల్లంతైన వారి ఆచూకీ ఇప్పటిదాకా తెలియరాలేదు. 14 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ప్రమాదంలో 8 మంది చిక్కుకుపోగా, వారు బతికుంటారన్న ఆశలు ఎప్పుడో ఆవిరయ్యాయి. వారి మృతదేహాలను వెలికితీసేందుకే వందలమందితో కూడిన సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తాజాగా, కడావర్ డాగ్ స్క్వాడ్ ను కూడా రంగంలోకి దింపారు. మృతదేహాలను గుర్తించడంలో ఈ శునకాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 15 అడుగుల లోతున ఉన్న వాటిని కూడా ఈ జాగిలాలు పసిగట్టగలవు. వీటితో పాటు 110 మంది సిబ్బంది కూడా టన్నెల్ లోకి ప్రవేశించారు. కాగా, ప్రత్యేక శిక్షణ పొందిన ఈ శునకాలు కేరళ పోలీస్ విభాగానికి చెందినవి. వీటిని ప్రత్యేకంగా హెలికాప్టర్ లో తీసుకువచ్చారు. ఈ ప్రయత్నంలోనైనా గల్లంతైన వారి ఆచూకీ లభిస్తుందేమోనని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హెూలీ రోజున ( మార్చి 14) ఈ పరిహారాలు చేయండి.. ఇంట్లో సంపద పెరుగుతుంది.. !

**హైదరాబాద్ పెన్ పవర్:**హిందూ మతంలో హెూలీ పండుగకు చాలా ప్రత్యేకత ఉంది. దాదాపు ప్రతి పండుగకు ఏదో ఒక పూజ చేస్తాం.. వినాయకచవితికి గణపతిని.. దసరాకు.. దీపావళికి అమ్మవారిని ఇలా ప్రతి ఫెస్టివల్? వెనుక ఓ చరిత్ర ఉంది. ఆ పండుగ రోజుల్లో ఏ దేవుడిని పూజిస్తే ఎలాంటి ఫలితాలు కలుగుతాయో పండితులు చెబుతుంటారు. అలాగే హెూలీ పండుగ రోజు కొన్ని ప్రత్యేక చర్యలు చేపడితే ఇంట్లో సంపద .. శ్రేయస్సు పెరుగుతుందని.. జాతకరీత్యా గ్రహ దోషాలు తొలగుతాయని పండితులు చెబుతున్నారు. మరి ఈ ఏడాది ( 2025) హెూలీ పండుగ రోజు ( మార్చి 14) ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలుసుకుందాం. . .

హిందువులు జరుపుకునే ప్రధాన పండుగలలో హెూలీ పండుగ ఒకటి. పిల్లలు పెద్దలు ఇష్టంగా జరుపుకునే రంగుల కేళి హెూలీ. ఈ రోజున ఎక్కడ చూసినా రంగులు వర్షంగా కురుస్తూనే ఉంటాయి. అయితే హెూలీ రోజున కొన్ని చర్యలు చేపడితే.. అవి ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరిగేలా చేస్తాయని వాస్తు శాస్త్రం పేర్కొంది.

హెూలీ రోజున ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుని ఆలింగనం చేసుకుంటారు. హెూలీ రోజున కొన్ని చర్యలు చేపడితే ఇంట్లో సంపద పెరుగుతుందని.. జాతకరీత్యా గ్రహ దోషాలు తొలగుతాయని పురాణాలు చెబుతున్నాయి. శాస్త్రం ప్రకారం కొన్ని నివారణలు కూడా సూచించబడ్డాయి.

ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజుని ( 2025, మార్చి 14) హెూలీ పండగగా జరుపుకుంటారు. ఈ హెూలీ హెూలీ హిందూ మతంలో ఒక ప్రధాన పండుగ. హెూలీ పండుగను చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా భావిస్తారు. దేశవ్యాప్తంగా హెూలీ పండుగను ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా జరుపుకుంటారు.




### హెూలీ రోజున చేయాల్సిన పరిహారాలు

**తులసి మొక్క:**

తులసి మొక్కకు దాదాపు హిందువులు అందరూ పూజలు చేస్తారు. తులసి మొక్కను లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు. అందుకే హిందువులు తులసి మొక్కకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. తులసి మొక్కలో లక్ష్మీదేవి నివాసముంటుందని పండితులు చెబుతున్నారు. హెూలీ పండుగ.. కొత్త సంవత్సరం ప్రారంభం కావడానికి సరిగ్గా 15 రోజుల ముందు జరుపుకుంటాం.. కొత్త సంవత్సరంలో అంతా కొత్తగా ఉండి.. జీవితం సంతోషంగా సాగాలని.. లక్ష్మీదేవి కటాక్షం కలగాలని.. హెూలీ రోజున తులసి మొక్కను నాటాలని శాస్త్రం ద్వారా తెలుస్తుంది. ఈ 15 రోజుల్లో తులసి మొక్క నాటుకుపోతుంది. అందుకే హెూలీ రోజున తులసి మొక్కను నాటడం వల్ల లక్ష్మీ దేవి ఆశీస్సులు లభిస్తాయి. లక్ష్మీ దేవి అనుగ్రహం వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు కలుగుతాయి. ఈ రోజున తులసి మొక్కను నాటడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయి.

**ఉదయించే సూర్యుని ఫోటో :**

ప్రతి రోజు సూర్య నమస్కారాలు చేస్తే ఆరోగ్యంగా ఉంటారని పండితులు చెబుతుంటారు. సూర్య భగవానుడి కరుణ .. కటాక్షాలు లేకపోతే ఏపని కలిసి రాదు. అందుకే బాగా కష్టాల్లో ఉన్నప్పుడు ఆదిత్య హృదయం.. సూర్యాష్టకం పారాయణం చేయాలంటారు. ఇక హెూలీ రోజున బ్రహ్మమహూర్తంలో ఇంట్లో.. తూర్పు వైపున ఉదయించే సూర్యుని చిత్ర పటాన్ని ఉంచి.. పసుపు.. కుంకుమ.. గంధంతో అలంకరించాలి. ఆ తరువాత సూర్యాష్టకం.. ఆదిత్య హృదయం పఠించాలి. చదవడం రాకపోతే.. ఓం శ్రీ సూర్యదేవాయ నమ: అనే మంత్రాన్ని 108 సార్లు చదవాలి. ఆ తరువాత సూర్యునికి పెరుగన్నం నైవేద్యం సమర్పించాలి. ఇలా చేయడం వలన జీవితంలో అదృష్టం కలుగుతుంది. అలాగే ఉదయించే సూర్యుని ఫోటోను ఆఫీసులో మీ టేబుల్? దగ్గర.. వ్యాపారస్థలంలో ఉంచితే పురోభివృద్ధి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. దీనివలన సూర్యభగవానుడి కరుణా.. కటాక్షాలు లభించి ఆర్థికంగా బలోపేతం అవుతారని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి ముందు వెండి నాణెం:**

హిందువులందరి ఇళ్లలో లక్ష్మీదేవి చిత్రపటం గాని.. విగ్రహం కాని ఉంటుంది. హెూలీ రోజున లక్ష్మీదేవి అమ్మవారిని అలంకరించండి. లక్ష్మీదేవి ఎదుట కొత్త చీర( రెండు జాకెట్? పీస్?లు అయినా పరవాలేదు), జాకెట్?పీస్ ఉంచి?.. గాజులు... పసుపు.. కుంకుమ.. గంధంతో పూజించండి. వీటితో పాటుగా వెండి నాణాన్ని ఉంచండి. ఆ తరువాత వెండి నాణానికి కుంకుమతో పూజ చేస్తూ.. లక్ష్మీదేవి అష్టోత్తరాన్ని చదవండి. ఆ తరువాత ఒక ముత్తయిదువుకు ఆ చీర.. జాకెట్?.. పసుపు.. కుంకుమ.. గంధం.. దక్షిణా.. తాంబూలం.. ఇచ్చి ఆశీర్వాదం తీసుకోండి. ఇక పూజ చేసిన వెండి నాణాన్ని ఇంట్లో డబ్బులు దాచే బీరువాలో పెట్టుకోండి. ఇలా చేయడం వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పండితులు చెబుతున్నారు.

**రాధాకృష్ణల చిత్రం:**

ఈ ఫొటోను ఇంట్లో బెడ్? రూంలో హెూలీ రోజున ( మార్చి 14) ఉంచాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కొత్తగా

పెళ్లయిన దంపతులు ఈ ఫొటోను బెడ్? రూంలో తూర్పుదిశలో ఉంచి.. అగర్?బత్తీలు వెలగించాలి. స్వామి చిత్ర పటం దగ్గర మధుర పదార్థాలు ( స్వీట్స్?) ఉంచాలి. ఆ తరువాత రోజున అంటే ఈ ఏడాది ( 2025) మార్చి 15 వాటిని ఆదంపతులు మాత్రమే తినాలి. ఇలా చేయడం వలన వైవాహిక జీవితంలో ఆనందం కలుగుతుందని పండితులు చెబుతున్నారు. కొత్తగా పెళ్లయిన వారే కాదు.. వైవాహిక జీవితంలో సమస్యలున్న వారు ( మనస్పర్థలు.. సంతాన సమస్యలు ఇంకా ఎలాంటి ఏసమస్య ఉన్నా) ఈ పరిహారాన్ని పాటిస్తే అంతా మంచే జరుగుతుందని వాస్తు నిపుణలు చెబుతున్నారు.

# బ్యాడ్ న్యూస్.. రెండు నెలల క్రితమే బీర్ల ధరలు పెంచారు.. ఇప్పుడు మళ్లీనా?




**హైదరాబాద్ పెన్ పవర్:**మద్యం ప్రియులకు షాక్.. బీర్లు, లిక్కర్ ధరలు మరింత భారంగా మారనున్నాయి. మొన్ననే పెంచారు..ఇప్పుడు మళ్లీనా..ఇలా బీర్లు, లిక్కర్ ధరలు పెంచుతూ పోతే ఎలా అని మద్యంప్రియులు వాపోతుంటే.. ధరలు పెరిగినకొద్దీ అమ్మకాలు తగ్గుతాయేమోనని వైన్స్ షాపులోళ్లు భయపడుతున్నారు. కర్ణాటకలో మద్యం ధరలు మరోసారి పెరగనున్నట్లు స్వయంగా సీఎం ప్రకటించడంతో మద్యం ప్రియులు తమ జేబులకు మరో పెద్ద బొక్క తప్పదని అంటున్నారు.

కర్ణాటక ప్రభుత్వం మద్యం ప్రియులకు షాకిచ్చింది. మద్యం ధరలు పెంచుతున్నట్లు ప్రకటించింది. 650 ఎంఎల్ బాటిల్ బీరు ధర ప్రీమియంలను బట్టి 10నుంచి 45 రూపాయలు పెంచనున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం(మార్చి7) కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్ 2025-26 ప్రవేశపెట్టిన సీఎం సిద్ధరామయ్య మరోసారి మద్యం ధరలను సమీక్షించనున్నట్లు తెలిపారు. 2024లో కర్ణాటకలో మద్యం అమ్మకాలు 36వేల 500 కోట్లుగా ఉంది.. ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని 40వేల కోట్లకు లక్ష్యంగా పెట్టుకుంది కర్ణాటక ప్రభుత్వం. ఈ ఏడాది జనవరి 20న బీరు సుంకాలు పెంచడంతో బీరు ప్రియులు ఇప్పటికే ధరల పెరుగుదల భారాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో మద్యం అమ్మకాలు పెరిగినప్పటికీ ఎక్సైజ్ శాఖలో ఆదాయ లోటును పూడ్చడానికి ఈ పెంపు అవసరమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో బిల్లింగ్ ధరపై ఎక్సైజ్ డ్యూటీ 185శాతం నుంచి 195 శాతానికి పెంచనున్నారు. లేదా లీటర్ కు 130 రూపాయలు పెంచనున్నారు. దీని ప్రకారం.. ఇప్పుడు 100రూపాయలున్న బాటిల్ ధర రూ. 145లకు చేరనుంది. 230రూపాయలున్న బాటిల్ ధర రూ. 245కు పెంచనున్నారు. అయితే మద్యం ధరలు పెరుగుదలపై అటు వైన్స్ షాపుల ఓనర్లు, ఇటు మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. రేట్లు పెంచితే బీరు అమ్మకాలు కనీసం 10శాతం తగ్గవచ్చని మద్యం విక్రేతలు భయపడుతున్నారు. గత వారం రోజులుగా బీర్ల సరఫరా లేదు. ప్రభుత్వం నిర్ణయంతో వ్యాపారం దెబ్బతింటోందని అంటున్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పర్యటన

**హుస్నాబాద్: పెన్ పవర్:**ఆక్కన్నపేట మండల కేంద్రంలోని రైతూ వేదికలో పార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడానికి పైలెట్ ప్రాజెక్టు గా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సిఈఓ మరియు డైరెక్టర్లు మరియు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వచించారు. ఎఫ్ బి ఓ లను వ్యాపార లావాదేవీలు, బలోపేతం చేయడానికి సూచనలు, మార్కెట్ సౌకర్యాలను అందించడం కోసం క్రిషి కల్ప ఫౌండేషన్ వాళ్ళ పనితీరును అడుగుతూ వారు నిర్ణీత వ్యవధి లోపు మార్కెట్ సౌకర్యాలను పూర్తి స్థాయిలో నేర్చుకుని స్వతహాగా చేయగలగాలి. స్థానికంగా ఏం పంటలు పండిస్తున్నారనే విషయాలను తెలుసుకుని రాష్ట్రం లో వివిధ మార్కెట్ లొ ధరలను గూర్చి మరియు అక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులకు గుర్తించి మనం ఎలాంటివి పంటలను ఎగుమతి చేయడం లాంటి విషయ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలి. ప్రసిద్ధ ఎఫ్ బీ ఓ అందరికీ ఒక రోల్ మోడల్ గా నిలవాలి. స్టార్ట్ అప్ కంపెనీలు అందుబాటులోకి ఉన్నవాటిని స్థానిక అవసరాల మేరకు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క డైరెక్టర్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలి. అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు ఏది పెడితే బాగుంటదో అన్వేషణ చేయాలని సూచించారు.

ఆక్కన పేట మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో నిర్మాణ్ సంస్థ వాళ్ళ సౌజన్యంతో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న కంప్యూటర్ ల్యాబ్ పనులను పరిశీలించారు. ల్యాబ్ పనులు దాదాపు పూర్తిగా వచ్చాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున వచ్చే ఏడాది అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందానికి తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న పలు సౌకర్యాలను తెలుపుతూ ఆయా తల్లిదండ్రులను ప్రేరేపించి ముఖ్యంగా ఈ పాఠశాలలో కాకుండా వేరే ఒక పాఠశాలలో పిల్లలు పంపించేందుకు గల కారణాలను వారి నుండి రాబట్టాలని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు కాసేపు ముచ్చటించారు అతి త్వరలో బోర్డు ఎగ్జామ్ ఉన్నందున ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని తెలిపారు. ఒత్తిడి గురికాకుండా ఉండాలంటే చదివిన సబ్జెక్ట్ క్షుణ్ణంగా ఏకాగ్రతతో చదవాలని పై స్థాయిలో వెళ్ళడానికి 10వ తరగతి ఒక పునాది లాంటిదని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది మీకు ఈ పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి విధంగా చదవాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు.

హుస్నాబాద్ ఐఓసీలో హుస్నాబాద్, కోహెడ మండలాల్లో రంగనాయక సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల యొక్క కాలువల భూసేకరణ నేషనల్ హైవే పనులు ఆగిన చోట భూసేకరణ, హుస్నాబాద్ లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాల భూసేకరణ గురించి ఆర్డీవో రామ్మూర్తి మరియు తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలని తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- 2.5 శాతం డిఏ ప్రకటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- డిఏ ప్రకటనతో ప్రతి నెల ఆర్టీసీ పై 3.6 కోట్లు అదనపు భారం
- మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఆడబిడ్డల అభివృద్ధి తెలంగాణ ప్రగతి గా ఇందిరా మహిళా శక్తి బస్సుల ప్రారంభం..
- లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డిఏ వల్ల ఆర్టీసీ పై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గామదిలో నుండి వచ్చిన ఆలోచన మహిళా దినోత్సవం సందర్భంగా అమలులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికుల అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైక్య సంఘాల చేతే బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. రేపు మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ తో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్ ,ఖమ్మం ,కరీంనగర్ , మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేశారు. మండల మహిళా సమైక్య ల ద్వారా కొనుగోలు చేసిన ఇందిరా మహిళా ఆర్టీసీ బస్సుల ద్వారా బస్సుల డిమాండ్ ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. మహిళా ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

## శంకర నేత్రాలయంలో , ,అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:** బల్కంపేటలోని శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శంకర నేత్రాలయం అధినేత డాక్టర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. సుమారు 200 మంది ఆశా వర్కర్లను ప్రముఖ మహిళలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలను గౌరవించాల్సిన కర్తవ్యం అందరిపై ఉందన్నారు. అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహించాలన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు జరిగినప్పుడే దేశ ప్రగతి సాధ్యపడుతుందన్నారు

## హర్యానాలో కూలిన ఆర్మీ జెట్ ఫైటర్



**హైదరాబాద్ పెన్ పవర్:**హర్యానాలో ఆర్మీయుద్ధ విమానం కూలింది. శుక్రవారం(మార్చి7)అంబాలా ఎయిర్ బేస్ స్టేషన్ నుంచి బయల్దేరిని భారత వైమానికి దళం కు చెందిన జాగ్వార్ యుద్ధ విమానం పంచకులలో కుప్పకూలింది. పైలట శిక్షణలో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో పైలట్ క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదంలో కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీకి %×ూఖీ% అధికారులు తెలిపారు. "శుక్రవారం అంబాలా దగ్గర %×ూఖీ% కి చెందిన జాగ్వార్ విమానం శిక్షణలో ఉండగా సాంకేతిక లోపం తలెత్తడంతో కూలిపోయింది..విమానాన్ని నివాస ప్రాంతాలకు దూరంగా నడిపి పైలట్ సురక్షితంగా దూకేశాడు. ప్రమాదానికి గల కారణాన్ని తెలుసుకోవడానికి %×ూఖీ% విచారణకు ఆదేశించింది"అని భారత వైమానిక దళం అధికారిక %శ% ఖాతాలో పోస్ట్ చేసింది.

## రూ. 35 లక్షల విలువ గల 34 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**హైదరాబాద్ పెన్ పవర్:**కడప జిల్లా బద్వేలు అటవీ ప్రాంతంలో 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో మేరకు ఆర్ ఐ చిరంజీవులు కు చెందిన ఆర్ ఎస్ ఐ పి.నరేష్ టీమ్ గురువారం నుంచి బద్వేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. సి.రామాపురం సమీపంలో ఎద్దులబోడు వద్ద రెండు మోటారు సైకిళ్లపై ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వీరు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా 34 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారి నించి మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దుంగలతో సహా స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వీటి విలువ రూ. 35లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసును ఎస్ ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు..!!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 12వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

మార్చి 27వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్ తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగుతోంది.

కాగా, మాల, మాదిగ, దక్కలి ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు.

అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

# మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సభ

**హైదరాబాద్ పెన్ పవర్:**మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం సభ ద్వారా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ లోని జగ్జీవన్ రావ్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మహిళలతో మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో జరిగే ఈ సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు.

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఊరు.. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు తమ భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని.. గర్భిణులు తప్పనిసరిగా కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలే ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.40 వేలకు పైగా ఖర్చు అవుతాయన్నారు.

బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు పిల్లలను పంపించాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.

ప్రాథమిక పాఠశాల సందర్శన

కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. పలు పాఠ్యాంశాలను ప్రశ్నించగా చిన్నారులు సరైన సమాధానం చెప్పడంతో కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలలోనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయడం కోసం అదనపు గది నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుజాత, డిసిపిఓ పర్వీన్, పిఓ సనా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయాన్ని జీర్ణచుకోలేకే కాంగ్రెస్ విమర్శలు..

**జగిత్యాల/పెగడపెల్లి, పెన్ పవర్:**



పార్లమెంట్ ఎన్నికలు మొదలుకొని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన ప్రతి ఎన్నికల్లో బీజేపీ విజయధంకా మోగిస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఇక అధికారం కల్ల అని తట్టుకోలేక బిజెపి పార్టీపై నాయకులపై కాంగ్రెస్ మంత్రులు నాయకులు చౌకబారు విమర్శలు చేస్తూన్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారి ఒప్పంద కుదుర్చుకున్నాయని బిఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందందాన్ని కుదుర్చుకున్నాయని కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న ఆరోపణలు చూసి తెలంగాణా ప్రజలు అసహ్యంచుకొని బీజేపీ పట్టం కట్టారని అన్నారు. బిజెపి కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కావని అలాంటప్పుడు ఎలా జతకట్టుతాయని బిఆర్ఎస్ ,కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కాబట్టి గతంలో పొత్తుపెట్టుకొని గెలిచి రాష్ట్రములో కేంద్రంలో అధికారం పంచుకున్నాయని గుర్తు చేశారు. బిఎస్పీ నుంచి పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ చివరి క్షణం వరకు కాంగ్రెస్ నుండి పోటీ చేయాలని ఆశించి బంగపడ్డారని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా డబ్బులు తరలిస్తుండగా దొరికి పోయినా విషయం తెలంగాణా మేధావులు మరచిపోలేదన్నారు. తెలంగాణా లో అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయినందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతాడని ముందే తెలుసుకొని ముఖ్యమంత్రి ప్రచార సభలో నరేందర్ రెడ్డి ఓడిపోయినా కాంగ్రెస్ పార్టీకి జరిగే నష్టం ఏమిలేదని అభద్రతభావం వ్యక్తం చేసి పరోక్షంగా హరికృష్ణకు మద్దతు తెలుపగానే మరుసటి రోజునే బిఆర్ఎస్ పార్టీ ప్రసన్న హరికృష్ణ బీసీ బిడ్డ కాబట్టి బిఆర్ఎస్ మద్దతు తనకే అని ప్రకటించడం బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ఒక్క తాను ముక్కలేనని మేధావులు అర్థం చేసుకొని ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారానికి బిజెపికి మద్దతుగా ఓటేసి గెలిపించారని అన్నారు. గత ప్రభుత్వంలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లో చేరితే ఇప్పుడు బిఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నప్పుడు ఎవరు ఎవరికీ లోపాయికారిగా వ్యవహరించారో తెలుసుకోవాలన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది కార్మికులు గతకొన్ని రోజులుగా కనిపించకుండ పోతే మంత్రి కొండా సురేఖకి భావోద్వేగం కలుగలేదు కానీ తన ఇంటి కుక్క చనిపోతే భావోద్వేగానికి గురై అంత్యక్రియలు జరిపించిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి కుక్కకు ఉన్న విలువ మనుషులకు లేదని ఎద్దేవాచేశారు. తెలంగాణాలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అనడానికి ఇది నిదర్శనం అని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి, సాయిల్ల తిరుపతి బీజేవైఎం నాయకులు ఓరుపుల అంజి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో కూడా చెరువులు మత్తడి దూకిన ఘనత కేసీఆర్ ది

**హైదరాబాద్ పెన్ పవర్:**,కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెందుతుందనిజిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత –సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం వంజేరపల్లె గ్రామంలోని పూర్తిగా ఎండిపోయిన ఉప్పు కుంట చెరువు ను నాయకులు, రైతులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత కేసీఆర్ కి చెందిందని అన్నారు. చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని, వెంటనే పొలాలకు నీరు అందించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంట పొలాలకు నీరు అందించిన రైతన్నల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్లు లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు ,నాయకులు కమలాకర్ రావు,రవి,రాజు,తిరుపతి,మహేష్ గంగారెడ్డి, శంకర్, సురేష్,హరీష్ యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య, రైతులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.